RNI No.: APTEL/2022/83523

# వసంత ప్రభ

తెలుగు దిన పత్రిక

సంపుటి (Volum) -04 సంచిక (Issue)-66 విజయవాడ | శుక్రవారం 29 ఆగష్టు 2025 | పేజీలు : 4 | వెల: రూ. 2/-

## సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలి

**విజయవాడ(గాంధీనగర్), ప్రభప్రతినిధి** సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె తల్లి సుగాలి పార్వతి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వికలాంగురాలినైన తాను ఎనిమిదేళ్లుగ్గా పోరాడుతున్నా న్యాయం జరగడం లేదని కన్నీటిపర్యంతమయ్యారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులకు శిక్షపడేలా చేసి న్యాయం చేస్తానని పవన్ కల్యాణ్ గతంలో హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ఆయన స్పందించాలి. లేదంటే జనసేన పార్టీ కార్యాలయం ఎదుట అమరణ నిరాహారదీక్ష' అని పార్వతి చెప్పారు.


## సెక్యూరిటీగార్డ్స్ కావలెను

లిబర్టీ ఎస్ బి క్యు ప్రైవేట్ లిమిటెడ్..
అంకూల్ పాటూర్ గ్రామం, చిల్లకూరు
మండలం తిరుపతి జిల్లా
సంప్రదించు నెంబర్లు,
9908515099,
9502006229,
8185098377
జీతం...రూ.13000.00


# ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

- దివ్యాంగుల పింఛన్లపై సీఎం భరోసా
- వైసీపీ హయాంలో అనర్హులకు పెన్షన్లు
- దివ్యాంగులకు ఒక్కరూపాయైనా పెంచలేదు
- దానిపై మాట్లాడే అర్హతే వారికి లేదు
- అనర్హుల గుర్తింపులో లోపాలు గుర్తించండి
- అధికారులు తప్పు చేస్తే సరిదిద్దండి
- ఎంతో చేస్తున్నాం.. చేసింది చెప్పుకొందాం
- పింఛన్ల పంపిణీకి ఇంటింటికీ వెళ్లండి
- జిల్లా కమిటీలను త్వరలో ప్రకటిస్తాం
- రాష్ట్ర కమిటీ కూర్పుపై కసరత్తు: సీఎం
- టీడీపీ ముఖ్య నేతలతో టెలీ కాన్ఫరెన్స్



**అమరావతి, ప్రభప్రతినిధి** అర్హుడైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని.. పింఛను అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. వైసీపీ హయాంలో చాలా మంది అనర్హులకు పింఛన్లు ఇచ్చారని.. దీనివల్ల అర్హులకు నష్టం కలుగుతోందని అన్నారు. ఏ ఒక్క అర్హుడికీ నష్టం జరుగకూడదంటే.. అనర్హులను తప్పించాల్సి ఉందని చెప్పారు. అనర్హులను గుర్తించే ప్రక్రియలో ఎక్కడైనా లోపాలున్నా.. అధికార యంత్రాంగం పొరపాట్లు చేసినా.. దానిని గుర్తించి సరిదిద్దే బాధ్యతను టీడీపీ యంత్రాంగం తీసుకోవాలని పిలుపిచ్చారు. తాత్కాలిక సర్టిఫికెట్లు ఉన్న వారికి నోటీసులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ పింఛను ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వినాయకచవితిని పురస్కరించుకుని బుధవారం ఆయన మంత్రులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ ముఖ్యనేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దివ్యాంగుల పింఛన్లపై వైసీపీ ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. దీనిపై ఆ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాల పునాదుల మీద రాజకీయం చేస్తోందన్నారు. 'వైసీపీ తప్పులు చేస్తూ.. వాటిని ఎదుటివారిపైకి నెడుతోంది. దీన్ని మనం సమర్థంగా తిప్పికొట్టాలి. దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనైనా.. గతంలో ఏ ప్రభుత్వాలైనా.. ఈ స్థాయిలో పింఛన్లు ఇచ్చాయా? సీఎంగా ప్రభుత్వ విధానాలను అమలు చేస్తాను. పార్టీ అధినేతగా పార్టీ యంత్రాంగం ఇచ్చే ఫీడ్‌బ్యాక్ తీసుకుంటాను. లోపాలుంటే సరిదిద్దుతాను' అని వివరించారు. సీఎం ఇంకా చెప్పారంటే..తెలుగు ప్రజలకు సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీయే. ప్రతి ఇంటికీ మనం చేసే మంచి పని చేరాలి. ప్రభుత్వం ఇబ్బందులున్నా సంక్షేమం అందిస్తుందనే విషయం ప్రజలు అర్థం చేసుకునేలా వివరించాలి. మరే రాష్ట్రంలోనూ ఇవ్వనంత పెద్దఎత్తున పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు గత ప్రభుత్వం రూపాయి కూడా పెంచలేదు. వైసీపీకి పింఛన్లపై నోరెత్తి మాట్లాడే అర్హత లేదు. దివ్యాంగుల పింఛన్లను రూ.500 నుంచి రూ.6 వేలు చేసింది టీడీపీ ప్రభుత్వాలే. డయాలసిస్ రోగులకు పింఛన్‌ను రూ.10 వేలకు పెంచిందీ టీడీపీయే. మంచానికే పరిమితమైన వారికి పింఛన్లు ఇవ్వడం మొదలుపెట్టిన టీడీపీ ప్రభుత్వమే.. ఆ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచింది. 63 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 1నే పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదికి రూ.35 వేల కోట్లు పింఛన్లకే ఖర్చు చేస్తున్నాంతెలుగు ప్రజలకు సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీయే. ప్రతి ఇంటికీ మనం చేసే మంచి పని చేరాలి. ప్రభుత్వం ఇబ్బందులున్నా సంక్షేమం అందిస్తుందనే విషయం ప్రజలు అర్థం చేసుకునేలా వివరించాలి. మరే రాష్ట్రంలోనూ ఇవ్వనంత పెద్దఎత్తున పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు గత ప్రభుత్వం రూపాయి కూడా పెంచలేదు. వైసీపీకి పింఛన్లపై నోరెత్తి మాట్లాడే అర్హత లేదు. దివ్యాంగుల పింఛన్లను రూ.500 నుంచి రూ.6 వేలు చేసింది టీడీపీ ప్రభుత్వాలే. డయాలసిస్ రోగులకు పింఛన్‌ను రూ.10 వేలకు పెంచిందీ టీడీపీయే. మంచానికే పరిమితమైన వారికి పింఛన్లు ఇవ్వడం మొదలుపెట్టిన టీడీపీ ప్రభుత్వమే.. ఆ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచింది. 63 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 1నే పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదికి రూ.35 వేల కోట్లు పింఛన్లకే ఖర్చు చేస్తున్నాం.ప్రజల కోసం పనిచేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పని చెప్పుకోవడమూ అంతే ముఖ్యం. 'సుపరిపాలనలో తొలి అడుగు' విజయవంతమైంది. ఇందులో భాగంగా 1.12 కోట్ల ఇళ్లకు పార్టీ యంత్రాంగం వెళ్లి.. చేస్తున్న మంచిని వివరించింది. 6న అనంతపురంలో 'సూపర్ సిక్స్- సూపర్‌హిట్' సభ నిర్వహిస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఎక్కువ చేశాం. మెగా డీఎస్సీ నిర్వహించాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఎంత మంది పిల్లలున్నా.. తల్లికి వందనం ఇచ్చాం. అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ అమలు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకారుల సేవలో భాగంగా వేట విరామ సమయంలో రూ.20 వేలు.. ఇలా ఎన్నో మంచి పనులు చేస్తున్నప్పుడు ప్రజల్లోకి వెళ్లి వివరించాలి.కార్యకర్తలు, నేతలు గట్టిగా పనిచేసి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించారు. ఏ ఎన్నిక వచ్చినా కూటమే గెలవాలి. మనం ఏ చిన్న తప్పు చేసినా భూతద్దంలో చూపించి దెబ్బతీయాలని ప్రత్యర్థులు చూస్తున్నారు. వారి కుట్రల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కొందరు తాత్కాలిక రాజకీయాలు చేయాలనుకుంటారు. దీని వల్ల ఇబ్బందులు వస్తాయి. శాశ్వత రాజకీయాలు చేయాలి. ప్రజల కోసమే రాజకీయాలు చేయాలి. టీడీపీ జిల్లా కమిటీల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయింది. త్వరలోనే ప్రకటిస్తాం. రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నాం.



## జపాన్‌కు పయనమైన ప్రధాని మోదీ

**ఢిల్లీ** ప్రధాని నరేంద్ర మోదీ రెండు దేశాల పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా గురువారం రాత్రి ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి జపాన్ కు పయనమయ్యారు. ఆ దేశ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు ఈ నెల 29 నుంచి 30 వరకు అక్కడ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా భారత్-జపాన్ 15వ వార్షిక సదస్సులో పాల్గొననున్నారు. ప్రధాని మోదీ చివరిసారి 2023 మేలో జపాన్‌లో పర్యటించారు. అనంతరం షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనా చేరుకోనున్నారు."జపాన్- భారత్‌ల మధ్య సంబంధాలు గత 11 ఏళ్లుగా స్థిరమైన, గణనీయమైన పురోగతి సాధించాయి. ప్రస్తుత పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడంపై దృష్టిసారిస్తాను. మరోవైపు.. ఎస్‌సీవోలో భారత్ నిర్మాణాత్మక సభ్యదేశం. ఉమ్మడి సవాళ్లను పరిష్కరించేందుకు, ప్రాంతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఎస్‌సీవో సభ్యదేశాలతో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉంది. ఈ సదస్సులో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ తదితరులతో భేటీ అయ్యేందుకు ఎదురు చూస్తున్నాను" అని పర్యటనకు బయల్దేరే ముందు ప్రధాని మోదీ ఓ ప్రకటన విడుదల చేశారు.చైనాలోని తియాంజిన్ వేదికగా ఈ నెల 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు నిర్వహించనున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఆ దేశంలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌పై అగ్రరాజ్యం విధిస్తున్న సుంకాలను ఇటీవల డ్రాగన్ ఖండించిన విషయం తెలిసిందే.

## విశాఖలో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్



**అమరావతి, ప్రభప్రతినిధి** విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై అధికారిక ప్రకటన వెలువడింది. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటుకానుంది. ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ ఆధారిత కంపెనీలకు డేటా సిటీని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన.

# నదుల అనుసంధానానికి పొరుగు రాష్ట్రాల సమ్మతి అవసరం లేదు...



**నెల్లూరు: ప్రభప్రతినిధి** గోదావరి, కృష్ణ పెన్న నదుల అనుసంధానంపై సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. రూ.84 వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సముద్రంలోకి పోయే వృథా జలాలపై కూడా రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. నదుల అనుసంధానానికి పొరుగు రాష్ట్రాల సమ్మతి అవసరం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..నదుల అనుసంధానంపై సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. అదే జరిగితే.. రాయలసీమ ప్రాంతంలో రెండవ పంటకి సాగునీరు ఇవ్వగలమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పూర్తవుతున్నాయన్నారు. గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక, హంద్రీ-నీవా ప్రాజెక్టుని పక్కన పడేస్తే, కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. చివరి వరకు నీటిని అందించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 30న సీఎం చంద్రబాబు ఆయా ప్రదేశాలకు సందర్శించనున్నారని పేర్కొన్నారు. సోమశిల నుంచి 18750 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుంది. ప్రస్తుతం సోమశిల, కండలేరులో 150 TMCల నీటిని నిల్వచేస్తామని ఆయన చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం సోమశిల నుంచి కండలేరు ఫ్లడ్ ఛానల్ సామర్థ్యం 12వేల క్యూసెక్కుల నుంచి 24 వేలకి పెంచుతామని చెప్పిందని మంత్రి ఆనం గుర్తు చేశారు. మాజీ సీఎం జగన్ ఆలోచన లేకుండా కమిషన్ల కోసం టెండర్లు పిలిచారని ఆరోపించారు. సోమశిల హైలెవల్ కెనాల్ కోసం అవసరమైన భూసేకరణ కోసం సీఎం చంద్రబాబు నిధులిచ్చారని తెలిపారు. జిల్లాలో 40 పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.12.8 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్ల కోసం రూ.50 కోట్లు ఇచ్చారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీల నిధులన్ని మళ్లించిందని విమర్శించారు. ఇప్పుడు కూడా తాము నిధులు ఇస్తామంటే, ఒక మండలం వైసీపీ ప్రజాప్రతినిధులు కలిసి రావడం లేదని ఆనం మండిపడ్డారు

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం

**అమరావతి, ప్రభప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ-30 పైలా దిలీప్‌కు విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పైలా దిలీప్‌కు బెయిల్ ఇస్తూ షరతులు విధించింది ఏసీబీ కోర్టు. 117 రోజులుగా దిలీప్ జైల్లో ఉన్నాడు. దిలీప్ కోర్టు అనుమతి లేకుండా దేశం వదిలి వెళ్లకూడదని ఆదేశించింది ఏసీబీ కోర్టు.దిలీప్ పాస్‌పోర్టును కోర్టుకు సరెండర్ చేయాలని ఆదేశించింది. ప్రతి వాయిదాకి తప్పకుండా హాజరుకావాలని చెప్పింది. ఈ కేసులో సాక్షులతో మాట్లాడకూడదని షరతు విధించింది. ఈ కేసులో సహ నిందితులతోనూ మాట్లాడకూడదని ఖండిషన్ పెట్టింది ఏసీబీ కోర్టు. లక్ష రూపాయలతో రెండు ష్యూరిటీలు సమర్పించాలని దిలీప్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీలో రూ. 53 వేల కోట్ల పెట్టుబడులు పెట్టే ప్రాజెక్టులకు ఆమోదం..

**అమరావతి, ప్రభప్రతినిధి** రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో త్వరగా అనుమతులు ఇస్తున్నామని, అదే తరహాలో ప్రాజెక్టుల గ్రౌండింగ్ కూడా అంతే వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. రూ. 53,922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుంచి ప్రతీ నెలా సమీక్షిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల్లో స్థితిగతులపై క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ అనుమతులు ఇచ్చిన ప్రాజెక్టుల వివరాలను, ఉత్పత్తి ప్రారంభించేందుకు ఎంత సమయం పట్టిందన్న అంశాలను విశ్లేషించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ ప్రాజెక్టు అయినా ఆలస్యం అవుతుంటే సంబంధిత సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు.

## మోదీ కూడా ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారు: రాహుల్ గాంధీ

**ఢిల్లీ** ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఈరోజు సీతామఢీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది పేర్లను అక్రమంగా తొలగించారని, ఇది ఓట్ల దొంగతనం కిందకే వస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయి.

# సంపాదకీయం

## టీడీపీకి చంద్రబాబు కొత్త రక్తం.. వ్యూహం అదరాల్సిందే..!

ఎప్పటికప్పుడు పార్టీని చైతన్యం చేయడంతోపాటు.. పార్టీలో నూతనోత్తేజం నింపే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు.. మరోసారి యువ రాగం వినిపించారు. త్వరలోనే పార్టీ సంస్థా గత ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ దఫా తొలిసారి.. పార్టీ పార్లమెంటరీ వారీగా ఎన్నికలు నిర్వహించి నాయకులకు పదవులు ఇవ్వనున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడుతున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని కూడా వెల్లడించారు.ఈ నేపథ్యంలోనే పార్టీలో పదవులుఈ దఫా కూడా.. యువతకు ఇవ్వనున్నట్టు చంద్రబాబు చెప్పారు. దాదాపు 40 శాతం మంది యువతకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఇటీవల నాయకులతో నిర్వహించిన.. వీడియో కాన్ఫరెన్సులో ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీలో ఇప్పటికే సీనియర్లు చాలా మందికి పదవులు ఇచ్చామన్న చంద్రబాబు.. వారి పనితీరుపై అసంతృప్తి ఉందన్నారు. ఎవరూ పార్టీ కోసం పెద్దగా కష్టప డుతున్న దాఖలాలు కనిపించడం లేదని అంటున్నారు.ఈ క్రమంలోనే యువతకు అవకాశాలను కల్పించడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరోసారి పరు గులు పెట్టించేందుకు సిద్ధమవుతున్నట్టు చంద్రబాబు చెప్పారు. దీనికి సంబంధించి రెండు సూత్రాల ఫార్ములాను కూడా చంద్రబాబు వెల్లడించారు. 1) ఇప్పటికే పార్టీలో ఉండి, పార్టీకోసం పనిచేస్తున్న యువ త: వీరికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. మరింతగా పనిచేసే సంస్కృతిని ప్రోత్సహించనున్నారు. దీంతో వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మరింత పుంజుకుని అధికారంలోకి వచ్చేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. 2) కొత్తగా యువతను చేర్చుకుని: పార్టీలోకి కొత్తగా మరింత మంది యువతను చేర్చుకునేందుకు చంద్ర బాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే.. వీరిని ఉన్నతస్థాయి విద్యావంతుల నుంచి ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఉద్యోగం చేస్తున్నవారు.. ప్రస్తుతం ఉద్యోగ వేటలో ఉన్నవారిని పార్టీలోకి చేర్చుకుంటారు. తద్వారా.. వీరికి డిజిటల్ బేస్డ్ బాధ్యతలను అప్పగిస్తారు. వీరు ఇంటి నుంచి పనిచేసుకున్నా అంగీకరించ నునట్టు చంద్రబాబే స్వయంగా వెల్లడించారు. మొత్తంగా.. ఈ రెండు రకాల మాధ్యమాల ద్వారా ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రజల్లోకి వెళ్లడంతోపాటు.. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే రెడ్ కార్పెట్ ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు.

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి.



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇన్చార్జ్ :**తన ఐదేళ్ళ పాలనలో జగన్ రెడ్డి దివ్యాంగుల పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెంచకుండా మోసం చేయగా, ఆరు వేల రూపాయలకు పెన్షన్ పెంచి దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.ఏ ఒక్క దివ్యాంగుడి పెన్షన్ తొలగించడం లేదని, అర్హులైన ప్రతీ దివ్యాంగుడికి కొత్తగా పెన్షన్ మంజూరు చేసే బాధ్యత చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో బోగస్ సర్టిఫికేట్లతో దివ్యాంగుల కోటాలో పెన్షన్ పొందిన అనర్హులను ఏరివేయడానికి చేపట్టిన తనిఖీ ప్రక్రియను తన ఫేక్ ప్రచారంతో అర్హులైన దివ్యాంగులలో గందరగోళం సృష్టిస్తున్న జగన్ రెడ్డి సైకో బృందం యొక్క అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.దివ్యాంగుల పెన్షన్ 12 రెట్లు పెంచిన ఘన చరిత్ర చంద్రబాబు నాయుడు ది అని, 2014-19 మధ్యకాలంలో అప్పుడు 500 రూపాయలుగా ఉన్న పెన్షన్ 3000 వేలకు పెంచారని గుర్తు చేశారు.2024 లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం 3000 రూపాయల పెన్షన్ రెట్టింపు చేసి 6000 రూపాయలు అందించి దివ్యాంగులకు అండగా నిలిచింది అని కొనియాడారు.అలాగే, వంద శాతం వైకల్యంతో మంచానికి పరిమితమైన దివ్యాంగులకు పదిహేను వేల రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఘనత భారతదేశంలోనే ఒక్క చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికే దక్కింది అని కొనియాడారు.2019-24 మధ్యకాలంలో జగన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పెంచలేదని, తన మోసపూరిత మాటలతో కాలం గడిపేసి ఐదేళ్లకు కలిపి పెంచింది 'గుండు సున్నా' అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, సయ్యద్ చాంద్ బాషా,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మణి తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ మండల కేంద్రం లో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ఆకస్మిక తనిఖీలు.




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (డోర్నకల్ )ఆగస్టు28 (ప్రభ):**తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ డోర్నకల్ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది హాజరు,రోగులకు అందుతున్న వైద్య సేవలు,మందుల లభ్యత,ఆసుపత్రి పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.ప్రజలకు మెరుగైన చికిత్స అందించడం లో ఎలాంటి నిర్లక్ష్యం జరగరాదని వైద్య సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్,క్షయ%-% మలేరియా నిర్మూలన వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. "ఆరోగ్యం పరమధనం %-% ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం" అని ఆయన గుర్తు చేశారు.ఆరోగ్య కేంద్రం తరువాత మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలను కూడా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ పరిశీలించి, సిబ్బంది సమయానికి హాజరై ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల దినోత్సవం



**తోటపల్లి గూడూరు ప్రభ ప్రతినిధి**విద్యుత్ అమరవీరుల దినోత్సవం సందర్భంగాపెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, సర్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ టి పి గూడూరు మండలం ఇస్కపాలెం సెంటర్ వద్ద ఇస్క పాలెం సిపిఎం శాఖా కార్యదర్శి బండి శౌరి గారి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దీక్ష దినం సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 28 /2000 సంవత్సరం విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు 25వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యుత్ ఉద్యమ అమర వీరులారా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లని మీ త్యాగాలను వృధా పోనివ్వమని మీరు చూపిన సమరశీల పోరాట బాటలో నడుస్తామని,ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మోడీ, అధాని అనుకూల విద్యుత్ సంస్కరణలకు, పెంచిన విద్యుత్ చార్జీలకు, స్మార్ట్ మీటర్లుకు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు ఐక్యమై పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పచ్చా మధు, ఇనమాల కొండయ్య, మోచర్ల రాధయ్య, జనార్ధన్ ,వీరయ్య బొచ్చు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుర్రపల్లిలో విద్యుత్ అమరవీరుల దినోత్సవం



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:**విద్యుత్ అమరవీరుల దినోత్సవం సందర్భంగాపెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, సర్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ గురువారం ఉదయగిరి మండలం కుర్రపల్లి కాశినాయన గడ్డ వద్ద సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాకు వెంకటయ్య, కోడె రమణయ్యలు మాట్లాడుతూ 28 ఆగస్టు 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు 25వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించామన్నారు. అనంతరం మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యుత్ ఉద్యమ అమర వీరులారా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లని మీ త్యాగాలను వృధా పోనివ్వమని మీరు చూపిన సమరశీల పోరాట బాటలో నడుస్తామని,ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మోడీ, అధాని అనుకూల విద్యుత్ సంస్కరణలకు, పెంచిన విద్యుత్ చార్జీలకు, స్మార్ట్ మీటర్లుకు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు ఐక్యమై పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకటేశ్వర్లు, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరిలో యువకుని దారుణ హత్య





**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి రూరల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన శివారెడ్డి (23) యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు శివారెడ్డి మంగళవారం నుంచి కనబడకపోవడంతో కుటుంబ సభ్యులు యువకుని కోసం వెతికారు చివరకు వెంకటగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని ఫారెస్ట్ జామాయిల్ చెట్ల మధ్య గురువారం శివారెడ్డి శవమై ఉండడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు గూడూరు డి.ఎస్.పి గీతా కుమారి పర్యవేక్షణలో శవాన్ని గుర్తించారు శివారెడ్డి కుటుంబ సభ్యులు బంధువులుసంఘటనా స్థలానికి చేరుకొని కన్నీటి పర్యంతం అయ్యారు వెంకటగిరి పట్టణంలో ఫోటో స్టూడియోలో ఫోటోగ్రాఫర్ గా శివారెడ్డి పనిచేస్తున్నడు స్నేహితులతో కలిసి ఘటన స్థలానికి వచ్చి ఉంటాడని పాత కక్షలు ఈ హత్యకు కారణమని బంధువులు చర్చించుకుంటున్నారు ఈ కేసును వెంకటగిరి సీఐ ఏవి రమణ ఎస్ఐ ఏడుకొండలు పరిశీలిస్తున్నారు

# వెంకటగిరిలో ఉచిత క్యాన్సర్ టెస్టులు



**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి పట్టణంలోని బంగారుపేట పి హెచ్ సి లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు గురువారం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ శివారెడ్డి తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బీపీ షుగర్ పరీక్షలతో పాటు పిం క్ బస్సులో మహిళలు పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు మహిళలకు ప్రత్యేకించి రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్ గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు వైస్ ఛాన్సర్ డాక్టర్ ఆర్ వి కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగధి పతి డాక్టర్ కే నాగరాజ్ నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టి ప్రత్యూష డాక్టర్ ఎం లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య భాను సూపర్వైజర్ సుశీల స్టాప్ నర్సులు రజిత జయసుధ ఎం ఎల్ హెచ్.పి లు పాల్గొన్నారు



## దిగువ అబ్బవరం కమ్మపల్లె ఆలయం పూజారి రాధాకృష్ణ మూర్తి బౌతికాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి ప్రభ ప్రతినిధి:**గురువారం రోజు రాయచోటి రూరల్ మండలం దిగువ అబ్బవరం కమ్మపల్లె ఆలయం పూజారి రాధాకృష్ణ మూర్తి మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు టీడీపీ నాయకులు గుర్రం బాలకృష్ణ నాయుడు తో కలిసి విచ్చేసి బౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.


# వరికుంటపాడు టిడిపి కార్యకర్తకు బొల్లినేని ఆర్థిక సాయం



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్** :వరికుంటపాడు పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్త నందిపోగు బాలయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబం వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావును కలిగిరి క్యాంప్ కార్యాలయంలో కలిసి వారి బాధను తెలియపరచారు. వెంటనే స్పందించిన బొల్లినేని వెంకట రామారావు గారు నందిపోగు బాలయ్య కుటుంబ సభ్యులకు రూ.10,000ల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు, పార్టీ కార్యకర్తలు కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నాను, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలిపారు.

# వైయస్సార్ వర్ధంతి జయప్రదం చేయాలి

## జిల్లా వైఎస్ఆర్సిపి యాక్టివిటీ సెక్రటరీ కల్లూరు



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** సెప్టెంబర్ 2న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు జయప్రదం చేయాలని జిల్లా వైఎస్ఆర్సిపి యాక్టివిటీ సెక్రటరీ, ఉదయగిరి మండలం శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

# సీతారామపురం లో మండల స్థాయి శిక్షణ

**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్ :** సీతారామపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉల్లాస్ -




అక్షరాంధ్ర- మండల్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం ఈఓ షేక్ మస్తాన్ వలి, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ అంకారావు, వాలంటీర్ టీచర్స్ కు దిశ నిర్దేశం తెలియజేయడమైనది కార్యక్రమమునకు ఏవో ,సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు పాల్గొనడం జరిగింది.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బొల్లినేని



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:**ఉదయగిరి మండలంలోని గంగులవారి చెరువుపల్లి పంచాయతీ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కప్పా శ్రీనివాసరాజు కుటుంబ సభ్యులను టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లినేని వెంకట రామారావు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీనివాసరాజు ఆకస్మిక మరణం తనను కలిచివేసిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధి కోసం శ్రీనివాసరాజుఎంతో కృషి చేశారని చేశారు.దశదినకర్మ నిర్వహణ కోసం బొల్లినేని వెంకట రామారావు 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# మరిపెడలో గణనాథుని విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసం



**ప్రజా మరిపెడ**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో అట్టహాసంగా జరిగాయి. మాజీ కౌన్సిలర్, విగ్రహ దాత విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఏకదంత వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత, మాజీ కౌన్సిలర్, విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ,విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు సిద్ధించాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గణనాథుని కరుణాకటాక్షాలతో మరిపెడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ప్రతిష్ఠోత్సవంలో మున్సిపల్ కేంద్రంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాభక్తులతో పూజలు చేశారు. గణనాథుని నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది. భక్తులు సకల శుభాలు కలగాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. వినాయకుని మహిమను కీర్తిస్తూ, భక్తి గీతాలతో కార్యక్రమం మరింత భక్తిమయంగా సాగింది. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో తొమ్మిదో వార్డు వినాయక మండపం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# విద్యుత్ అమర వీరుల సాక్షిగా..

### అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటాం




**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇన్చార్జ్ :**బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగాల సాక్షిగా అదానీ స్మార్ట్ మీటర్లను అట్టుకుంటామని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ కూడలిలో గురువారం వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ముగ్గురుని బలిగొని నేటికి సరిగ్గా 25 ఏళ్లు గడుస్తోందన్నారు. ఆ ఘటన ఫలితంగా చంద్రబాబు అధికారాన్ని కోల్పోయారని గుర్తు చేశారు. ప్రపంచ బ్యాంకు, కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా అప్పట్లో చంద్రబాబు పాలన కొనసాగించారని మండిపడ్డారు. నేడు అదే పంథాను అనుసరిస్తూ ఓటమికి మరింత చేరువవుతున్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా మేల్కొని ప్రజలపై అదానీ స్మార్ట్ మీటర్లు, అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని రుద్దడం మానకుంటే మరో విద్యుత్ ఉద్యమం తప్పదన్నారు. అనంతరం అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, అన్వర్ బాషా, లాల్ బాషా, సిపిఐ నేతలు గోపి, మించిల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో



**ప్రభ ప్రతినిధి - గూడూర్ రూరల్**28.08.2025వ తేదిన గురువారం జడ్పీహెచ్ఎస్ నెలబల్లి రెట్టపల్లి హై స్కూల్ నందు ఉదయం 10:30 గంటలకు పాఠశాల నందు ఈ నెల 29వ తేదిన క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా వస్తువులు మరియు 10 కుర్చీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన పరికరాలతో పాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి యూనిఫామ్ కొట్టుగులు కొరకు వేయి రూపాయలు అందజేస్తున్నామని తెలియజేశారు. వీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. హెచ్ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ సేవలను అభినందించారు పాఠశాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి సురేష్ ఉపాధ్యాయులు, ప్రగతి సేవా సంస్థ సెక్రటరీ జి చంద్రశేఖర్,ప్రగతి కుటుంబ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పయ్యావుల మురళి నాయుడు, వాకాటి రామ్మోహన్రావు, రవి, వెంకటేశ్వరరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# వెంకటగిరిలో బ్రహ్మోస్ వినాయక స్వామి ఆపరేషన్ సింధూర్ఇండియన్ ఆర్మీ వినాయకుడు ప్రత్యేక ఆకర్షణ



**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి**
వెంకటగిరి పట్టణంలో వినాయక మండపాలు ప్రత్యేకమైన కోణంలో వినాయకులను రూపొందించడంలో ఓ ప్రత్యేకత ఉంటుంది అదే దిశగా ఈ ఏడాది పట్టణంలోని కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం సెంటర్లో ఆపరేషన్ సింధు ర్ చెందినఆర్మీ వినాయకుడు బజారు వీధిలోబ్రహ్మోస్ వినాయక స్వామి ఏర్పాటు చేశారు అద్భుతమైన అలంకరణతో భక్తులను ఆకట్టుకుంటున్నది పట్టణంలో వేలంపాళ్యం తూర్పు వీధి భారీ వినాయకులను ఏర్పాటు చేశారు




వినాయక చవితి రోజున నిమజ్జన కార్యక్రమంలో భాగంగా పలు వీధుల్లోనే వినాయక విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరాయి ప్రత్యేకించి తూర్పు వీధిలో శివాలయం వీధిలో బజారు వీధిలో వేలంపాలెం వినాయక మండపాలనుఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శనం చేసుకున్నారు తూర్పు వీధిలోఊరేగింపును ప్రారంభించారు భారీగా తెనాలి బ్యాండు వాయిద్యాలుబాణాసంచా పేలుళ్లతో యువత చిందులతో గమ్మత్తైన పాటకచేర్లు మధ్య వినాయక స్వామి ఊరేగింపు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు పట్టణంలో మూడు రోజులు వినాయక స్వామి మండపాలు నిర్వహించే క్రమంలో వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం మొదటి చాటు బుధవారం రాత్రి మొదలుకానున్న సందర్భంగా సాంప్రదాయ%శీ% పాటిస్తూ జాతర చాటు వేయకముందు వినాయక స్వాములు ఊరేగింపులు నిమజ్జనం కార్యక్రమం జరపడం ఆనవాయితీని పాటిస్తూ ఊరేగింపులు నిర్వాహకులుచేపట్టారు

# నేడు మరిపెడకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

### చేయూత పింఛనుదారుల సనహా సమావేశం
### పింఛన్లు పెంచకుంటే ప్రభుత్వంపై యుద్ధమే : ఎమ్మార్పీఎస్ నాయకులు




**ప్రభ మరిపెడ**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని చేయూత పింఛనుదారుల సనహా సమావేశం నిర్వహించగా . ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఐనాల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ మాట్లాడుతూ ,ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు ఇంకా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పింఛనుదారులకు ?2000 నుంచి ?4000కు, వికలాంగులకు ?4000 నుంచి ?6000కు పెంపు చేయాలని ప్రభుత్వం వాగ్దానం చేసినప్పటికీ, అది అమలులోకి రాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ హామీల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటనలు చేపడుతున్నారని తెలిపారు. ఆ కార్యక్రమంలో భాగంగా ఈనెల 29వ తేదీన డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో చేయూత పింఛనుదారుల సనహా సమావేశం జరగనుందని ప్రకటించారు. ఆ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు జినక స్వామి మాదిగ, మాజీ కౌన్సిలర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎడెల్లి పరుశు రాములు, ఎడెల్లి సైదులు, టౌన్ అధ్యక్షులు బాషిపంగు వీరబాబు, యువ నాయకులు బాష్పంగు సునీల్, సీనియర్ నాయకులు దూడపాక వెంకన్న, మరిపట్ల వెంకన్న, వడ్లకొండ బాబు, లక్ష్మయ్య, గుండె నాగభూషణం, తప్పెట్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయిస్తూ ం పింఛన్ల పెంపు హామీని ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనులను అకస్మికంగా పరిశీలించిన పథక సంచాలకుడు వెంకటరత్నం.




పీలేరు నియోజకవర్గం **ఆర్సి ఇంచార్జ్ ప్రభ ప్రతినిధి** 28బీకె.వి.పల్లి మండలంలోని వగళ్ళ, కె.వి.పల్లి గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పథక సంచాలకులు వెంకటరత్నం అకస్మికంగా సందర్శించారు. వగళ్ళ పంచాయతీ పరిధిలో లోకేశ్వర రైతు పొలంలో నాటిన మామిడి మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధరలు రావాలంటే హిమాయత్, కేసర్, బెంగళూరు మంచి వంటి దిగుబడి రకాల మామిడి వంగడాలను ఎంపిక చేసుకొని సాగు చేయాలని సూచించారు. మొక్కల సంరక్షణ కోసం ప్రభుత్వం మూడేళ్ల పాటు నీటి పోసే పని, దున్నుట, ఎరువులు, అంతర పంటలు వంటి వ్యయాలను భరిస్తుందని తెలిపారు,తరువాత కె.వి.పల్లి పంచాయతీలో సిద్దయ్య పొలంలో జరుగుతున్న సేద్యపు కుంట పనులను పరిశీలించారు. మస్టర్ రోల్లో నమోదు చేసిన శ్రామికుల పేర్లు, వారి హాజరు వివరాలను తనిఖీ చేశారు, ఉపాధి హామీ పథకం కింద మన మండలంలో పనిచేసే ప్రతి అర్హులైన వారికి 100 రోజులపాటు ఉపాధి కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు,ఉపాధి హామీ పథకం ప్రకారం రోజుకు వేతనం రు.307గా నిర్ణయించబడిందని, దీనికి తగ్గట్టుగా క్రమపద్ధతిలో పని చేయాలని శ్రామికులను కోరారు. ఒక జాబ్కార్డ్ కలిగిన కుటుంబం పని చేస్తే 100 రోజులకు రు.30,700 లబ్ధి పొందవచ్చని ఆయన వివరించారు,ప్రతి రైతు పొలంలో కందకాలు, బండ్ ప్లాంటేషన్, సేద్యపు గుంటలు ఏర్పాటు చేయడం ద్వారా భూసంరక్షణ, నీటి నిల్వల పెంపు, పంటల దిగుబడులు మెరుగుపడతాయని ఆయన తెలియజేయడం జరిగిందన్నారు.

# ఆర్ఎస్ ప్లాజా కమిటీ ఆధ్వర్యంలో

### వినాయక విగ్రహ ప్రతిష్ఠ



**ప్రభా మరిపెడ**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. భక్తి శ్రద్ధల నడుమ గణనాథునికి మహా పూజలు నిర్వహించగా, పట్టణం అంతా ఉత్సవ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సకల సిరి సంపదలు సిద్ధించాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొనాలని, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. గణనాథుని ఆశీస్సులతో మరిపెడ పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆశిస్తున్నాం అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కేంద్రంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నామస్మరణలు, భక్తిగీతాల మధ్య గణనాథుని విగ్రహ ప్రతిష్ఠ పూర్తవ్వగా, భక్తులు సకల శుభాలు కలగాలని ప్రార్థనలు చేశారు. వినాయకుని మహిమను స్మరించుకుంటూ, ఆర్ఎస్ ప్లాజా ప్రాంగణం భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి విజయోత్సవ జయప్రదం చేయాలి.



**పీలేరు నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ ప్రభా ప్రతినిధి** 28బీపీలేరు మండల కేంద్రంలో 30-8-2025 వ తేదీ శనివారం ఉదయం ఉ దయం 10 గంటలకు పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పీలేరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించే స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. కావున పీలేరు నియోజకవర్గం లోని రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జీలు,గ్రామ మరియు పట్టణ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు మరియు లు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు, నల్లారి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సభకు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు పీలేరు ఎమ్మెల్యే కార్యాలయ టిడిపి మండల నాయకులు తెలిపారు.

# గుండెపోటుతో భవన నిర్మాణ కార్మికుడు మృతి



**-శ్రీకాళహస్తి , టౌన్ ప్రభ ప్రతినిధి** గుండె పోటుతో భవన నిర్మాణ రంగ కార్మికుడు మృతి చెందాడు. పట్టణంలోని శాంతి నగర్ కు చెందిన పోలయ్య(50) భవన నిర్మాణ రంగ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం పెళ్ళకూరు మండలంలోని నెలబల్లి గ్రామానికి వెళ్లి ఓ ఇంటి వద్ద సెంట్రింగ్ పనులు చేస్తుండగా గుండె పోటుకు గురయ్యాడు. సహచర కార్మికులు గుర్తించి హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వెంకటగిరిలో పోలేరమ్మ జాతర తొలిచాటు



**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి పట్టణంలోని గ్రామశక్తి పోలేరమ్మ తల్లి జాతర తొలి చాటు బుధవారం రాత్రి నిర్వహించారు కంపాలెం గాలి గంగల మండపం నుంచి నుంచి చాటు మొదలై గ్రామ నడిబొడ్డునున్న పోలేరమ్మ తల్లి రాయి వద్ద పూజలు చేసి అలసద్దురాళ్లకు పూజలు చేస్తూ రేపు బుధవారం కాక వచ్చే బుధవారం వెంకటగిరి పోలేరమ్మ జాతర అంటూ చాటింపులు వేస్తూ పట్టణంలో చాటింపు నిర్వాహకులు విధుల్లోతిరుగుతూ ప్రచారం చేశారు

## తూపిలిపాలెం వినాయక నిమర్జనం ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్,

**ప్రభ వాకాడు ప్రతినిధి** వాకాడు మండలం లోని పర్యాటక కేద్రం అయిన తూపిలిపాలెం సముద్ర తీరాన్ని వినాయక నిమర్జన కార్యక్రమం లో ఏర్పాట్లను పరిశీలించేందుకు గురువారం గూడూరు సబ్ కలెక్టర్.రాఘవేంద్ర మీనా. గూడూరు డి.ఎస్.పి గీతా కుమారి వారు వినాయక నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు ఇటు మండల రెవెన్యూ అధికారులకు మరియు వాకాడు పోలీస్ వారికి నిమర్జన కార్యక్రమం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ నిమర్జనానికి విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు . గూడూరు డి.ఎస్.పి మాట్లాడుతూ ఎక్కడ కూడా నిమర్జనం కార్యక్రమం లో ఏ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు చూడాలని మద్యం తాగి వాహనాలు నడిపిన మద్యం సేవించి వినాయక నిమర్జనానికి సముద్రం లోకి వెళ్ళేటపుడు తాగిన వారిని సముద్రం లోపలకి అనుమతి లేదు అని ఆమె అన్నారు . వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ భక్తులు గ్రామ కాపులు అందరూ పోలీస్ శాఖకు రెవెన్యూ శాఖకు సహకరించాలని ఆయన కోరారు ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు వారి వెంట వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ పి. నాగ బాబు వాకాడు



రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ మోహమ్మద్ రఫీ వాకాడు యం.పి.డి.ఓ.శ్రీనివాసులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్ మరియు రెవెన్యూ అధికారాలు సిబ్బంది పోలీస్ అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అత్యంత ఉత్సవంగా గణపతి వినాయక స్వామి విగ్రహ బొమ్మ నిమజ్జనం చేసిన బ్రాహ్మణ సంఘ నాయకులు.

**పీలేరు నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ ప్రభ ప్రతినిధి** 28బీ పీలేరు మండల లో గురువారం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుబ్రమణ్య శర్మ ,కార్యదర్శి ఉద్వా పనింద్ర శర్మ ల ఆధ్వర్యంలో వినాయక స్వామి విగ్రహ బొమ్మ నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఆనవాయితీగా సాగే గణేష్ నిమజ్జన కార్యక్రమం భాగంగా గార్గేయ నది ఒడ్డున వినాయక విగ్రహాలను ఉంచి వేద పండితులు అందరూ షోడశ గౌరీ దేవి పూజ, గణపతి పూజ గావించి హారతులు సమర్పించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవి, గణేశుడి పై భక్తి గీతాలను ఆలపించారు. సంఘఉపాధ్యక్షులు తెనాలి రామసుబ్రహ్మణ్యం,మాట్లాడుతూ షోడశ గౌరీ దేవి పూజ అంటే 16 ఉపచారాలతో చేసే పూజ అని, ఈ పూజను వివాహిత స్త్రీలు సంతోషకరమైన వైవాహిత జీవితం కోసం, అవివాహిత స్త్రీలు మంచి భర్త కోసం చేసుకొనే పూజ అన్నారు. ఈ దినం తల్లి గౌరీదేవిని, కుమారుడు వినాయకుడిని పూజిస్తారన్నారు, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలను ఉపయోగించాలన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం గణేషుడి విగ్రహాలను ప్రవహించే నీటిలో గానీ, కాలువలు లేదా ఏదైనా చెరువులో నిమజ్జనం చేయడం శ్రేష్టమన్నారు. గణేష్ నిమర్జనం వేడుకల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారో చెప్పాల్సిన అవసరం లేదన్నారు, ఈ కార్యక్రమం చివరగా బ్రాహ్మణ ముత్తైదువులందరూ పసుపు, కుంకుమలను, తాంబూలాదులు ఇచ్చిపుచ్చుకున్నారు, బ్రాహ్మణ సంఘ సభ్యులు తెనాలి రామ సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ రావు, కె.వెంకటేశ్వర్లు, మయూరినాథ్, విరూపాక్షం కాశీనాథ్, నరసింహమూర్తి, అప్పయ్యబట్ల శ్రీధర్,కృష్ణ ప్రసాద్,టీచర్ ప్రసాద్,చంద్రశేఖర్



స్వామి కరణం రామ్మూర్తి,సత్యనారాయణ రావు, ఆంజనేయ శర్మ, ఎ.సాయి, కొని దెన శివప్రసాద్ , జి శ్రీధర్, బాలాచార్,తదితరులు పాల్గొన్నారు.

## డక్కిలి, కమ్మపల్లి రోడ్డులో అట్టహాసంగా శ్రీ గణేష్ ఉత్సవాలు





**ప్రభ న్యూస్ – డక్కిలి ప్రతినిధి ( ఆగస్టు 28 )** తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, డక్కిలి కమ్మపల్లి రోడ్డులో, కమ్మపల్లి రోడ్డు గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. విద్యుత్ దీపాల అలంకారాలతో గణేషుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. విఘ్నేశ్వర మండపంలో ఉన్న గణేష్ విగ్రహాన్ని డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ గణేషుని విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డక్కిలి సునీల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, అనంతరం గణేషుని విగ్రహానికి తీర్థ ప్రసాదాలు అందజేశారని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మరియు ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ఐదువ రోజు ఆదివారం గ్రామోత్సవం నిర్వహించి శ్రీ గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## యోగ రాష్ట్ర పోటీలలల్లో మరోసారి రెండు బంగారు పతకాలు సాధించిన మాస్టర్ అయిలం సుజాత



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్ :**ఆగస్టు 21 24 వ తేదీ తాడేపల్లిగూడంలో 6వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ యోగసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్-2025 ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి లో యోగ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి లోని శ్రీ శివసాయి యోగ సెంటర్ మాస్టర్ అయిలం సుజాతకు రెండు బంగారు పథకాలు (ఉమెన్ సీనియర్ ఫోర్వర్డ్ బెండ్ విభాగంలో మొదటి స్థానం మరియు ట్విస్టింగ్ బాడీ విభాగంలో మొదటి స్థానం) సాధించింది.అలాగే త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.యోగ మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ.... యోగ వల్ల మన ఆరోగ్యం ఉల్లాసంగా,ఉలాత్సాహంగా ఉంటుంది. అలాగే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.కావున ప్రతి ఒక్క యోగాను అభ్యసించాలని కోరారు. అలాగే మాస్టర్ కు విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు

## స్వర్ణముఖి నదిలో కుళ్లిన మహిళ మృతదేహం

### స్థానికులా... స్థానికేతరులా?



**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** ఇటీవల కాలంలో అత్యధికంగా ఆరు బయట ప్రాంతాల్లో అనుమానాస్పద మహిళా మృతదేహాలు వెలుగులోకి వస్తున్నాయి. గురువారం పెళ్లకూరు మండలంలోని కలవకూరు గ్రామ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో గుర్తించలేని పరిస్థితిలో ఉన్న కుళ్ళిన మృతదేహన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం స్థానికులది మాత్రం కాదని సమీప గ్రామస్తులు అంటున్నారు. స్థానికేతరులు హత్య చేసి నదిలో వదిలేసారా ! అ త్యాయత్నానికి పాల్పడి, హత్య చేసి ఇసుకలో పూ డ్చారా ? అనే అనుమానాలు కూడా స్థానికుల వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో కూలీ పనుల కోసం ఆ గ్రామానికి సమీపంలో ఉన్న మేనకూరు సెజ్ పరిశ్రమలకు పొరుగు రాష్ట్రాల నుంచి అనేకులు వస్తుంటారు. కలవకూరు గ్రామానికి కాళహస్తి పట్టణం కూడా సమీపంలో ఉంది. ఆ ప్రాంతం వారు ఎవరైనా అయి ఉంటారేమో అని ఆలోనలు వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా మహిళ వారం రోజుల క్రితం చనిపోయి ఉంటుందని చర్చించుకుంటున్నారు ఆ మహిళ గుర్తుపట్టలేని స్థితికి చేరింది అనే కోణం ఆలోచిస్తే నీటి తడి తోపాటు ఇసుక పొరల కింద మహిళ శవం గుర్తించలేని రూపురేఖలుగా పూర్తిగా మారి ఉన్నాయి. ఏది ఏమైనా ఇటీవల అనుమానాస్పదంగా చనిపోయిన మృతదేహాలు మహిళలే కావడంతో చర్చనీయాంశం . పెళ్లకూరు ఎస్ ఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పీఎం నిమిత్తం 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిక తరలించి కేసు నమోదు చేసి చనిపోయిన మృతదేహంపై విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## శ్రీకాళహస్తి పురవీధుల్లో విహరించిన గణనాథుడు



**శ్రీకాళహస్తి : టౌన్ ప్రభ ప్రతినిధి**శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలోని ప్రధాన గణపతికి వినాయక చవితి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. తదుపరి ఉత్సవమూర్తికి ఆలయ అలంకారం మండపంలో వివిధ రకాల పుష్పాలతో, ఆభరణాలతో సుందరంగా అలంకరించి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మూషిక వాహనంపై స్వామివారిని అధిష్టించి పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కర్పూర నిరాజనాలు పట్టారు.

## ఈ రోజు శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు.



**తిరుమల/ ప్రభ న్యూస్/ ఆగస్టు 28**ఈ రోజు ఉదయం తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి వర్యులు తమిళనాడు పార్టీ అధినేత గౌ శ్రీ అన్బుమణి రాందాస్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గౌ శ్రీ కొల్లు రవీంద్రా గారు మరియు చిత్తూరు శాసనసభ్యులు గౌ శ్రీ గురజాల జగ్మోహన్ గారితో కలసి శ్రీవారిని దర్శించుకున్న చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ దేవలోపమెంట్ చైర్మన్ డాక్టర్ సి ఆర్ రాజన్ గారు.

## చెట్లు నాటండి – పర్యావరణాన్ని కాపాడండి..!

### మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్




**ప్రభ న్యూస్ – ఆర్.సి ఇంచార్జి వెంకటగిరి.** తిరుపతి జిల్లా, వెంకటగిరి మండలం, గుండ్లసముద్రం గ్రామంలో మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ తన జీవితకాలం ప్రతిరోజూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా నేడు 67వ రోజు సందర్భంగా పలు రకాల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన జీవితకాలంలో విధిగా మొక్కలు పెంచాలని, భవిష్యత్ తరాలకు మంచి ప్రకృతిని అందించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు. మొక్కల పెంపకంతోనే వాతావరణ పరిస్థితుల్ని సమన్వయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అజయ్ కుమార్, మణి , ప్రసన్న తదితరులు

## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన బొల్లినేని



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి మండలం గంగులవారి చెర్లోపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి మతకాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు హాజరయ్యారు.పోటీల్లో విజేతలకు బొల్లినేని వెంకట రామారావు బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గులు అందంగా వేశారని అభినందనలు తెలియజేశారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తన తరపున కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు బొల్లినేని వెంకట రామారావుకు ఘనస్వాగతం పలికారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో అమెరికా నివాసి బద్రి లంకెళ్ళ.




**శ్రీకాళహస్తి, టౌన్ ప్రభ ప్రతినిధి**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనానికి చిత్తూరు నివాసి అమెరికాలో స్థిరపడిన బద్రి లంకెళ్ళు కమిషనర్ – మాడిసన్ మెట్రోపాలిటన్ సీవరేజ్, డిస్ట్రిక్ట్ కమిషన్ సభ్యులు విచ్చేశారు. వారికి తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధుబాబు. సీనియర్ రిపోర్టర్ షేక్ రఫీ స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ఆశీర్వాదం ఇప్పించారు.

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సి పి రాధాకృష్ణన్ వీడ్కోలు పలికిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్ :**తిరుమల పర్యటన పూర్తిచేసుకుని తిరుగు ప్రయాణమైన ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ,సి పి రాధాకృష్ణన్ కార్యకర్తలతో కలిసి, రేణిగుంట విమానాశ్రయం నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కోనేటి అయ్యప్ప , చందు రాయల్, సిద్ధూ రాయల్, చోటు, రవి రాయల్, హుకుంసింగ్ తదితరుల పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పారిశుద్ధ్య పనులు



**శ్రీకాళహస్తి : టౌన్ ప్రభ ప్రతినిధి** శ్రీకాళహస్తిలో వినాయక చవితి సందర్భంగా పట్టణాన్ని ఎప్పటికప్పుడు మున్సిపల్ కార్మికులు పరిశుభ్రం చేస్తుండడం పట్ల స్థానిక ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని బేరి వారి మండపం, బజార్ వీధి, కుమార స్వామి తిప్ప, మార్కెట్ ప్రాంతాల్లో పూజా సామాగ్రి అమ్మకాలు జరిగాయి. అనంతరం ఎక్కడికక్కడ చెత్తను వదిలివేయడంతో సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ, తిరుమలరావు తమ సిబ్బందితో శుభ్రం చేయించారు.

Printed published & owned by R.VINAY D.NO 1_4/4_20 kamakotinagar Vijayawada. Krishna dist ANDHRAPEDESH. Printed at Arunodaya note bookmanufacturees P Ltd. H no 33..5..8.papaiah streetseetharamapuram Vijayawada 520002 Krishna district.ANDHRAPRADESH. Editor : R. Vinay. Executive Editor : Valipi Srinivasulu.Cell no; 9494181170 Title Code : APTEL/16168 RNI NO. 2022/83523

# రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి - సిపిఎం నాయకులు

**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం** రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసుకొని రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పులి గండ్ల శ్రీనివాసులు కోరారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం తాసిల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో అంబటి వెంకటేశ్వర్లకు సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వమే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి కారు పంట అయిన వెంటనే రెండవ కారు పంటను వేసుకునేందుకు నాయకులు,అధికారులు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు సంతోషంగా రెండవ కారు పంటను వేసుకొని పంట చేతికి వచ్చే సమయంలో తాము పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నాయకులను, అధికారులను కోరినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా ప్రభుత్వం మిల్లర్లతో లాలూచీపడి రైతులకు అన్యాయం చేస్తుందన్నారు . రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసుకోవాలని రైతుల తరఫున జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. వర్షాకాలంలో రైతు ఆరుగాలాలు కష్టపడి పండించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ఎటువంటి గిడ్డంగులు లేవన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ రాజు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు,



సీనియర్ సిపిఎం పార్టీ నాయకులు జానకిరామయ్య, బిల్లా రఘురామయ్య, పుత్తేటి మల్లికార్జున వ్యవసాయ మండల కార్యదర్శి, గరికపాటి సురేష్ వ్యవసాయ మండల కమిటీ సభ్యులు , సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలపై పోరాటాలు కొనసాగుతాయి



**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం** గత 25 సంవత్సరాల క్రితం విద్యుత్ పోరాటానికై వీరమరణం పొందిన అమరవీరులను స్మరించుకుంటూ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళ పుల్లయ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం సిపిఎం కార్యాలయం నుండి విద్యుత్ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ బెజవాడ గోపాల్ రెడ్డి పార్కు సెంటర్ నందు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం వారిని స్మరించుకుంటూ విద్యుత్ చార్జీలపై వారి త్రోవలోనే పోరాటం చేస్తామని సిపిఎం పార్టీ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా ఊహించని ఉద్యమం జరగగా ఆ క్రమంలో హైదరాబాదు బషీరాబాద్ లో చంద్రబాబు నాయుడు నియంత గా మారి పోలీసులు కాల్పులు జరగగా ముగ్గురు నాయకులు వీరమరణం పొందారు. మరలా ఇన్ని సంవత్సరాల తరువాత మళ్లీ అప్పటి ముఖ్యమంత్రి నేడు విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్లు బిగించుకోండి అంటూ కంటికి కనిపించకుండా చాప కింద నీరులా విద్యుత్ చార్జీలు పెంచేస్తున్నారన్నారు. ప్రజలపై ఇంతటి బారాన్ని మోపడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం పై ఆయన మండిపడ్డారు. 25 సంవత్సరాల అయిన సందర్భంగా అమరవీరులను తలచుకుంటూ వారి త్యాగాలను వృధా కానివ్వమంటూ విద్యుత్ చార్జీలపై పోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పులిగండ్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, గండవరపు శ్రీనివాసులు జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి, జొన్నలగడ్డ వెంకమ రాజు జిల్లా రైతు సంఘం కమిటీ సభ్యులు, పోతంశెట్టి శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు, పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/ ఆగస్టు 28 (ప్రభ):** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో గురువారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి,పదవి విరమ ణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టర్ మాట్లాడుతూ. ప్రతీ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అని అన్నారు.సుదీర్ఘకాలం రవీందర్ రెడ్డి విద్యాశాఖలో సేవలందించి రాష్ట్రస్థాయిలో మహబూబా బాద్ జిల్లాను పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలబెట్టినం దుకు ఆయన చేసిన కృషి అమోఘమైందన్నారు. పట్టుదల,క్రమశిక్షణకు మారు పేరుగా ఆయన పని చేశారని గుర్తుకు చేశారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ. విద్యాశాఖ బలోపేతానికి రవీందర్ రెడ్డి ప్రణాళికాప్రకారం పని చేశారని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి హాజరైన తదితరులు రవీందర్ రెడ్డి చేసిన కృషి సేవలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పి సీఈ వో పురుషోత్తం,బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఏడిఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి,వేముల సురేష్ గ్రౌండ్ వాటర్,డీఎం సివిల్ సప్లై కృష్ణ వేణి,మెప్మా పీడీ విజయ, విద్యాశాఖ సిబ్బంది అప్పా రావు,చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు,విజయ కుమారి, సతీష్,లచ్చి రాము,బాలాజీ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాసేవకుడు ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటు...

### ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి



**రాయచోటి ప్రభ ప్రతినిధి:** ప్రజాసేవకుడు ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెకు విచ్చేసారు.ఆవుల వేణుగోపాల్ రెడ్డి నివాసంలో ఆవుల వేణుగోపాల్ రెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపారు.వారి కుమారులు మాజీ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఆవుల హర్షవర్షన్ రెడ్డి లను పరామర్శించారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ అవుల వేణుగోపాల్ రెడ్డి దేవపట్ల గ్రామానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రజానేతగా, దాన ధర్మాలలో ఎముకలేనిచేయిగా, ప్రజలందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ, విశేష ప్రజాభిమానం పొందిన ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి బాధాకరమన్నారు.ఆవుల కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, సంబేపల్లె మాజీ జెడ్ పి టిసి గొర్ల ఉపేంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పహల్గామ్ ఉగ్రదాడిపై ఎన్ఐఏ కీలక ప్రకటన.. హంతకుల సంఖ్యపై స్పష్టత





జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్, బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిపై ఎన్ఐఏ స్పందించింది. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల సంఖ్యపై గురువారం అధికారిక ప్రకటన చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిలో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు మాత్రమే పాల్గొన్నారని వెల్లడించింది. 'ఆపరేషన్ మహదేవ్' తర్వాత ఎన్ఐఏ మొదటిసారిగా అధికారిక ప్రకటన చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల సంఖ్యపై ఎన్ఐఏ అధికారిక ప్రకటన ఇవ్వడం వెనుక ఓ బలమైన కారణం ఉంది.పహల్గామ్ ఉగ్రదాడి నుంచి ప్రాణాలతో బయటపడిన బాధితులు తమపై నాలుగు నుంచి ఐదుగురు ఉగ్రవాదులు దాడి చేసినట్లు చెప్పారు. జమ్మూకాశ్మీర్ పోలీసులు కూడా నలుగురి కంటే ఎక్కువమందే దాడిలో పాల్గొన్నారని, ఉగ్రవాదులతోపాటు స్థానికులు కూడా భాగమయ్యారని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఎన్ఐఏ స్పష్టత ఇచ్చింది. పాకిస్తాన్‌కు చెందిన ముగ్గురు టెర్రిస్టులు మాత్రమే ఈ దాడిలో పాల్గొన్నారని స్పష్టం చేసింది. ఎన్ఐఏ దర్యాప్తులో ఏం తేలిందంటే.. ఆ ముగ్గురు బైసరన్ లోయలో దాడి చేయడానికి ముందు రెక్కీ నిర్వహించారు.ఆ లోయ నిర్మానుష ప్రదేశంలో ఉండటం.. పోలీసుల బందోబస్తూ తక్కువగా ఉండటంతో దాన్నే ఎంచుకున్నారు. ఎక్కువ మంది టూరిస్టులు అక్కడి వస్తుండటం కూడా ఓ ప్రధాన కారణం. ఆ ముగ్గురు ఉగ్రవాదులు 3 వేలు ఖర్చు పెట్టి అక్కడే బస చేశారు. ఉగ్రవాదులకు బస ఏర్పాటు చేసిన వారిని కూడా ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలెట్టాయి. జులై నెలలో ముగ్గుర్నీ కాల్చి చంపేశాయి. ఈ విషయాన్ని రాజ్యసభలో కేంద్ర మంత్రి అమిత్ షా స్వయంగా వెల్లడించారు.

## రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఏ డి ఏ లక్ష్మీ మాధవి సూచించారు. గురువారం స్థానిక ఏ డి ఏ కార్యాలయంలో సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, వి ఏ ఏ లు, వీహెచ్ఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటలను ఈ పంట నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి,మదన్,సునీల్,విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సున్నంవారి చింతల పాఠశాలను తనిఖీ



**ఉదయగిరి, ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి మండల పరిధిలోని సున్నంవారిచింతల ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఇఓ తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల అభ్యసన పఠన స్థాయిలను తెలుసుకొని వారు ఏ స్థాయిలో ఉన్నారో గమనించి ఆ స్థాయి నుండి విద్యాబోధన చేయవలెనని తెలియజేశారు. తదుపరి పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలిస్తూ రికార్డులు అన్నియు ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉంచాలని తెలియజేశారు. విద్యార్థుల అపార్ట్ ఐడి జనరేషన్,ఎఫ్ఏ వన్ మార్క్స్ ఎంట్రీ నూటికి నూరు శాతం తప్పనిసరిగా పూర్తి అయ్యేటట్లు చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సువార్తమ్మ గారు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పై మండల స్థాయి సమీక్ష




**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్** ఉదయగిరి మండల స్త్రీ శక్తి భవనంలో గురువారం ఉల్లాస్ పై మండల స్థాయి సమీక్ష సమావేశం ఉదయగిరి మండల అభివృద్ధి అధికారి అప్పాజీ అధ్యక్షతన జరిగింది.ఎంఈఓలు టి. వెంకటేశ్వర్లు,తోట శ్రీనివాసులు మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా 100 రోజులలో తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని మండల స్థాయిలో 1492 మందిని నిరక్షరాస్యులుగా గుర్తించామని ఈ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు మండల స్థాయిలో 149 మంది వివోఏలను నియమించడం జరిగిందని ఒక్కొక్క వివో ఏ కు పదిమంది చొప్పున కేటాయించామని ప్రతిరోజు 5 గంటల నుండి ఏడు గంటల లోపల ఒక గంట పాటు వీరికి అక్షరాభ్యాసం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి లు, రిసోర్స్ పర్సన్ ఎండి కరీముల్లా, వయోజన విద్య కోఆర్డినేటర్ అంకారావు ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర విజయవంతంలో వాలంటీర్లే వారధులు

**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం** అక్షర ఆంధ్ర కార్యక్రమ విజయవంతానికి వాలంటీర్లే వారధులని బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీవో ఎం. నారాయణరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం రూరల్ పరిధిలోని 13 సచివాలయాలలో అక్షరాంధ్ర కార్యక్రమ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పరిధిలో 3705 మంది నిరక్షరాస్యులను 317 మంది వాలంటీర్లు అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతార న్నారు. ఈ కార్యక్రమం ద్వారా చదవడం, రాయడం,ఆర్థిక,డిజిటల్ అక్షరాస్యతను అందించి వారిని సంపూర్ణ విజ్ఞానవంతులుగా మారుస్తామన్నారు. ప్రతిరోజు గంటపాటు 100 రోజులు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. నిరక్షరాస్యులు అందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని అన్ని ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యులవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్, అక్షర ఆంధ్ర సమన్వయకర్త గండికోట సుధీర్ కుమార్, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

